ఆంధ్రభూమి వివిధ వాఙ్మయ సంపుటి

ఆదివారం 20-6-1971

మమతకు సంకెళ్ళు

గతవారం తరువాయి

మరోసారి మోహన్ గదిలోకి వచ్చి వెళ్ళింది రుక్మిణమ్మ. మోహన్ అలసటగా పడుకొని ఉన్నాడు.

"నిద్రపోతున్నావా మోహన్?" అడిగింది దావిద.

"లేదమ్మా అలసటగా వుంది" పడుకునే జవాబిచ్చాడు మోహన్ "రాత్రి తావలసినంత నిద్రపోవ్వగాని లేచి రెడీ అవు" అంది ఆజ్ఞాపిస్తున్నట్లు.

మోహన్ తలివైపు తిరిగాడు.

పట్టుచీర కట్టుకొని, నగలు పెట్టుకొని రెడీగా వస్తామని కబురు చేశాను లేవాళ్ళు లిస్తుకు"

"కమిందమ్మా నేను రాలేను" అన్నాడు

"లేదు నువ్వురావాలి. నా మాటమీద ఏమాత్రం విలువవున్నా వచ్చి తీరాలి వెంటనే విమానాలో వస్తాను రెడీగా వుండు" వెళ్ళి పోయిందావిద.

మోహన్ మదిలో శ్యామల వెదిలింది "అమ్మకు చెప్పెయ్యాలి" అనుకొన్నాడు కానీ ఆ అవకాశం ఇవ్వలేదావిద. యాంత్రికంగా తయారై వెళ్ళి మూలకు వెళ్ళి కనీసం అమ్మాయిని తలెత్తైనా చూడలేదు.

ఇంటికి వస్తూండగా దారిలో "అమ్మాయి వచ్చగా, కుందనపు తీగెలాగుంది బి. ఏ చదివింది ఏం తక్కువైంది? వెంటనే పదవుపనుకున్నాను పిల్లనచ్చింది.కానీ నిన్ను అడిగి చెప్పాలని, ఆగాను" అంది విద

"వాకు నచ్చలేదమ్మా" విసుగ్గా అన్నాడు.

"ఏం ఎందుకు నచ్చలేదు"

[illegible] చూడలేదనటం. నిన్న వెళ్ళాడ ఆ పాళ్ళు ఒకమ్మాయి శ్యామల అని ఆమె నాకు నచ్చింది వెళ్ళాడతానని మాట యిచ్చి వచ్చాను" అన్నాడు. కాదు పోర్టికోలో వచ్చి ఆగింది. అంతవరకు ఉల్లాసం ఉరకలు వేసున్న ఆవిద మోహన చిటపట లాడింది. అయినా అవన్నీ మనసులోనే దాచుకొంటూ లోనికి దారి తీసింది. మోహన్ కారు షెడ్‌లో పెట్టి వచ్చే సరికి డ్రెస్సయినా మార్చుకొనుండా కుర్చీలో అలాగే కూర్చుండి పోయిందావిద. అతను వచ్చి అమె ఎదురుగా కూర్చున్నాడు.

"ఇంతకీ ఆ అమ్మాయి ఏం చదువుకుంది"

"దవ తరగతి"

"పిల్ల తెలుగా బాగుంటుందా?" అడిగిందావిద.

"అదమ్మా కొన్ని నల్లగా ఉంటుంది. మరీ అందగత్తె కాదులే" అని జవాబిచ్చాడు.

"మరి నీకేలా నచ్చింది మోహన్?" మాట్లాడలేదతను.

"నారు మాతం నచ్చలేదు"

లేచి నిల్చున్నాడు

"క్షమించమ్మా. ఇంతవరకు, నీ మాట కాస్త అలక్ష్యంగా విన్నా, ఏనాడు అవ దాటలేదు. కానీ నన్ను క్షమించడానికని ఇష్టలొసారి అడుగుతున్నాను శ్యామలను

కుమారి స్వాతి

పెళ్ళాడి తీరవలసిందే," అలోచించకో అనేసి తన గదిలోకి వెళ్ళి పోయాడు

"ఏమిటిది ఇది నిజమా?

తన కొడుకు తను గీసిన గీటు దాటని మోహన్ ఇన్నెదిరిస్తున్నాడు నిజమా!"

అచేతనంగా అలాగే ఉండి పోయిందావిద.

. . .

ముడు రోజు లిద్దరి మధ్య ముభావం రాజ్యం చేసింది. ఈ నరికి మోహన్ మెత్తబడి.

"నీ యిష్టమే అమ్మా" అంటాడను కొంది

నిజంగా మోహన్ మనను "అమ్మ మాట కాదన్నానే" అని బాధపడుతుంది. పరుక్షణం.

"ఇది భారతదేశం నేను హిందూ స్త్రీని నా చిత్రం పరొకరివద్ద వుంటే నా భావి ఎలాగవుతుందో ఆలోచించండి"

అన్న శ్యామల మాటలు కలించే హృదయాన్నుకదిపు [illegible]

ఆ భావనల మధ్య మూడురోజులు మందకొడిగా సాగిపోయాయి.

"ఇక కొడుకు వద్ద తొలిసారిగా ఓడి పోయిన రుక్మిణమ్మ అతనితో రాజి పడటానికి నిశ్చయించుకొంది

ఆ సాయంకాలం మోహన్ బజారు నుండి రాగానే "తొందరగా రెడీ అవు మోహన్ బజారు వెళ్దాం" అంది అతి ప్రశాంతంగా "బజారుకా? దేనికమ్మా?" నాలుగు రోజులకు తనతో సాధారణంగా మాట్లాడ కల్గిన తల్లిని చూసి జాలివేసింది ఆ క్షణంలో ఆ విద ఏది చెప్తే అది చేసేసేవాడే.

"బట్టలు కొందాం మోహన్. లేపు

శ్యామల బాళ్ళాను వెళ్ళి వద్దాం" "అమ్మా నువ్వుపనకూ ఇగాఇప్పుడుకుంటున్నావా? శ్యామలను చూడాలనే ఇన్నీ ఎందుకు?"

"నువ్వు చూళావు నీకు నచ్చింది ఇక నాకు కొ వలసిందే ముందు మీ యిద్దరూ సుఖంగా ఉంటే చాలదా?" అంది మమత కళ్ళలో చిందినూ.

"అమ్మా నువ్వు దేవతవు" అన్నాడు అనందాతి శయంతో.

. . .

అంతర్జాతీయ చిత్రకళా పోటీకి చిత్రాలు పంపించాలి అతని మనసు చిత్రకళవైపు మళ్ళింది. వారం రోజులు తనను తాను మరచి రేగా మాతంగా చిత్రించుకొన్న దృశ్యాలను అద్భుత కళాఖండాలుగా తీర్చి దిద్దాడు అని టోకి జీవం చిందిస్తూ మళ్ళీ మళ్ళీ చూడాలనిపించేది మనక మనక వెలుగులో గీసిన శ్యామల చిత్రం 'స్నానానంతరం' అన్న టైటిల్‌తో దాన్ని పోటికి పంపించాడు.

అతని హృదయంలో చిత్రకారుడు తొలగి పోగానే, శ్యామల ప్రవేశించింది

"నా రాణి నా జీవనంలో ప్రవేశించేందుకింకా నాలుగు రోజులు కావాలి" అనుకున్నాడు కలల అలలో తెలిపోతూ

* * *

నాలుగు రోజుల తరువాత అతడూహించినటుగా జీవనంలో అతి ప్రశాంతంగా ప్రవేశించింది శ్యామల.

రుక్మిణమ్మకి శ్యామల అనలు నచ్చలేదు. అవిడకి ముందు చదువు పోరా చదువు, అందం కావాలి చెక్కిన బొమ్మలు కావాలి కానీ సహజ సౌందర్యం ఆస్వాదించలేదావిద ఐనా మోహన్ కోసం ఒప్పుకొంది అందుకే మోహన్ లేని సమయంలో ఆ యింట ఇద్దరే మనుషులున్నా శ్మశాన నిశ్శబ్దం రాజ్యం చేస్తుంది శ్యామల అనిగతో [illegible] విజ పీటినా వలకదని గ్రహించి వూరుకొంది.

ఆరోజు అతనాఫీస్ నుంచి వచ్చేసరికి పంచంమీద అడ్డంగా పడుకొని "వేయి పడగలు" చదువుతోంది శ్యామల సాధారణంగా ఆ సమయానికి స్నానంచేసి రెడీగా అతనికోసం ఎదురు చూస్తుండేది ఆ రోజు చదువుకోడంలో మునిగి పోయిందేమో పరిసరాలు గ్రహించే స్థితిలోలేదు.

మోహన్ పడసంలో ఆశ్చర్యం తొంగి చూసింది.

"శ్యామలా నువ్వు వున్నకాలు చదువుతావా" అనడిగాడు. ఉలికి పాటుతో పుస్తకం మూసేసి

"అబ్బ అప్పుడే ఐదయిందా" అంది, ఏయిటి విశ్వనాథ సత్యనారాయణ పుస్తకాలు నీ కర్థమౌతాయా?"

"ఎందుకర్థంకావు? కాకపోతే ఎలా చదువుతాను" ఎదురు ప్రశ్నించింది. మోహన్ నిర్ఘాంత పోయాడు,

బదో తరగతి చదివిన శ్యామలలో విశ్వనాథ సత్యనారాయణ వర్ణనలు అర్థంచేసుకోనేటంత సంస్కృతి ఉంటుందనుకోలేదు.

"ఆ ఏముందులే వారి రచనల్లో వర్ణనలేగా" అన్నాడు.

"చదివి అర్థం చేసుకోగలిగితే ఆ వర్ణనలోనే వుందిమాధుర్యమంతా" అంది శ్యామల

ఆ రోజు శ్యామలను గృహిణిగా కాక మరో కోణంలో చూడగలిగాడు మోహన్ ఆమెలో భావలోని అందాలు ఆస్వాదించే శక్తివుంది దానికి పోత్సహమిస్తే ఆమె నాకు రచయితగానో విమర్శకు రాలిగానో తీర్చి దిద్దవచ్చు వెంటనే మోహన్ ఆలోచన వరోవైపు మళ్ళింది.

"శ్యామలకు చదువు చెప్పే...

అలోచన రాగానే ఆచరణలో పెట్టే స్వభావ మతనిది అక్షణమే అది అరగాలి

"శ్యామలా నేరోమాట చెప్తాను. నువ్వు కాదనకూడదు "

"ఏం ఎందుకు కాదన కూడదు? నాకూ ఆలోచించుకొని పనను వుంది ఆలోచించి యిష్టమైతేనే వింటాను" శ్యామల అంది

ని తెలియాడు మోహన్. చదువుకొని వాళ్ళకు ఆలోచన అనేది వుండదని.ఏదో యాంత్రికంగా బతుకు గడిపేసారనీ అతని అభిప్రాయం. కాని శ్యామల ఉబాటుతో అది అదృశ్యమై పోయింది

"సరే నీయిష్టమైతేనే చెయ్యి. నీకు చదువు చెప్పను. ప్రైవేట్‌గా చదివి మెట్రిక్ పరీక్షలు వ్రాయగలవా?"

"ఈ వయసులో చదువా? ఎదురు చూడనిది విన్నట్టు అదిరి పడింది

"ఏం నీ వయసేం పాతికా నలభయా? ఎందుకు చదవ కూడదు? ఈ వయసు వాళ్ళంతా ప్రైవేట్ స్కూల్ లో నా విడవరి

[illegible]

"చదవగలను" [illegible]

"పరే పుస్తకం పెన్ పట్టా"

"ఇప్పుడేనా?"

"అవును అలస్యమెందుకు?" అనాడు

అలా ప్రారంభిద్దామని దడువు సాయంకాలం ఆఫీసునుండి వచ్చింది మొదలు రాత్రి పది వరకు మోహన్ గుడువు అమె గమ్యురాలు.

"అబ్బనాకు నిద్రవస్తోంది " చెప్తున్న లెక్కల పుస్తకం మూసేసింది.

"శ్యామలా చెప్పుకోడం మూసేసింది గానే అన్నాడు.

తొమ్మిది" అంది కళ్ళుమూస్తూ

"ఇంకా గంట వరకు పుస్తకం విడవ కూడదు" అజ్ఞ

"పట్టుకొని నిద్రపోవద్దా? చిలిపిగా అడిగిందామె

"నీ తలిని తటలు తరువాత ప్రదర్శించవచ్చు పుస్తకం తెరు"

"తెరవటపోలే" నవ్వుతూ అమె

"శిక్షించబడతావు"

"శిక్షకు సిద్ధమే"

మరుక్షణం మోహన్ చెయ్యి శ్యామల చెవిని ఎడవుకు మార్చింది

"అబ్బ ఏమిటిది?"

"శిక్షకు సిద్ధపడ్డావుగా"

"వద్దులండి చదువుతాను" అంటు పుస్తకం వుచ్చుకొంది.

"అలా దారికి రావాలి" అన్నాడు నవ్వుతూ.

ఏడాది తిరిగే నరికి పరీక్షలు వ్రాసేందుకు సిద్ధ పడిందామె. ఆమెలో క్రమ

(మిగతా 5వ పేజీలో)

వేంకటేశ్వర గేయశతకము

తెలుగు భాషాసందనంలో ప్రబంధాది వివిధ పక్రియా పుష్పవృక్షాలలో శతక వాఙ్మయము ఒక ప్రత్యేక వైశిష్ట్యము గల సన్నజాజి లాంటిది అది సహృదయ హృదయాలను సౌందర్య సౌరభాలచేత నిరంతరము పరవశులనుజేసి అంతరంగాలలో అనవరతం రసానందం కురిపిస్తూనే ఉన్నది ఈ సన్నజాజి తెలుగుదేశంలో కాలమోని కన్నులువిప్పి ఎనిమిది దశాబ్దాలు గడచినను ఇప్పుడే వికసించినట్లున్న పరిమళాల వెదజల్లుతూ ఉన్నదా అన్నట్లు గుపిస్తున్నది.

సామాన్యుల సరళభావ పరంపరలనూ అసాధారణమేధాసంపన్నులపాండితీ కౌండిన్యమును తనలో లీనంజేసికొని కాలంపేసూన్న గాలాలను తమూషాగా తచ్చించుకుంటూ. సంఘం ఎగిలిన్న నంకళ్ళను సరి కొత్త ఉపాయంతోపేరిస్తూ అందరిని మురిపిస్తూ శతాబ్దాలుగా మనలో సంయమనంలో సహగమనంచేస్తున్న ఒక ఒక సాహితీ జీవనవంతి ఈ శతక వాఙ్మయం సంఘ సరోవరంలో వ్రతుతు పుంలోనూ విలాసంగా విహారంచేసే రాజ హంస ఈ వాఙ్మయం

ఈవాఙ్మయంలో కవి యాత్మానుభవాలు నెమళ్ళలా పురులువిప్పి కన్నిస్తాయి. కాబట్టియే ప్రతి సహృదయ స్వాంతానికిపరమ సన్నిహితంగా ఉంటాయి. ఇవి ముక్తకాలైనను ముచ్చటగొల్పు మకాయింపులుం దిస్తూ ఏకసూత్రతను ఎదలో పొదుగుకొంటాయి సామాజిక, రాజకీయ, సాంస్కృతిక పరిణామాల ఆయువుపట్టులను ఇట్టే పట్టియిచ్చి, పరమాణువునుండి బ్రహ్మం దమ్ వజకు అనాథుడు శ్రీనాథుడు అనకుండా అన్నిటి నమదర్శనం నెరపుతూ వస్తు ఉన్న విశాలహృదయం గలది కాబటియే ఏ శాఖలోనులేని గ్రంథ సంఖ్యా బాహుళ్యం ఇందులో కన్పిస్తుంది ఈ విధంగా నవున విషయాలను ప్రవంచించు నీ శాఖ కొన్ని ముఖ్యనియమాలను కూడ తలిగియున్నది అని సంఖ్యాపరుటవృత్త రస భాషా సంబంధమైనది ఈ విషయా

తిరుమల శ్రీనివాసాచార్యులు

లను దృష్టియందుంచుకొని చూచినచో ప్రతిభాసంపన్నులను ప్రసిద్ధ కవులను సైన శ్రీ వేముగంటి నరసింహాచార్యులు గారు మాత్రాచ్ఛందస్సులోరచించిన "వేంకటేశ్వరవినుతి" యను గేయకృతిని-గేయ శతక మనవచ్చును

ఈ కృతిలో నూటయొక్కటి గేయములన్నవి. ప్రతిగేయంచివర "వెంకటేశ్వర" అను మకుటం ఉన్నది. వీరి గేయములలో ఏడుమాత్రలబొప్పున నడచే మిశ్రగతి ప్రయుక్తమైనది. ప్రతి చరణంలో యతియీ ప్రాసయతియీ విధిగా బాడబడియున్నది శ్రీమాన్ నరసింహాచార్యుల వారి గేయకృతిలో ఒకప్రధానముతోటు దేనికొన్నది కృతినామం వేంకటేశ్వర వినుతి సార్థకం కాబటి ఇది భక్తిశతకమనుశతకం ఇందులో కావ్యధారలే ప్రయోగింపబడినది

ఈ నియమపంచకమును తనలోబీర్చలేసికొనిన ఆచార్యులవారి "వేంకటేశ్వర వినుత" అను గేయకృతి తెలుగులో గల 2,శ గేయశతకాలలో నొక్కటి అదునికులలో నెక్కదను దొక్కని ప్రశంసను వీరు ప్రదర్శించి గేయశతక వాఙ్మయాన్ని మరింత విస్తృతం చేసినారు

శ్రీ వేముగంటి నరసింహాచార్యులుగారు ఒక చక్కని కవిగా చిరకాలంగా ఆంధ్ర దేశానికి సుపరిచితులు. ఇందు మించు 1940 నుండియే వారు కవితా రచన సాగిస్తున్నారు. ప్రబోధము వారి మొదట్ల క్రమ వికాసం సంతరించుకొంటున్న వారి కలం నుండి అమరజీవి బాపూజి కవితాంజలి. నవమాలిక, తిక్కన, వీరపూజ గోపాల కృష్ణ సుప్రభాతం (సంస్కృతం) మణికింగిలి వంటి కావ్య - ఖండ కావ్యములు వెలువడి కవితా లోకంలో వారికి మంచి స్థానమును సంపాదించి పెట్టినవి వీరికి ప్రతిభా వ్యుత్పత్తి. అల్పాక్షరాల నరిపాళ్ళలో సుందుట ఒక విశేషం మంజుల భావ మరాళాలను మధుర భాషా నరసిలో నాడించు నేర్పు ఈ కవి గారి కలంలోని బలం దీనికి వారి చక్కని కావ్యం-తిక్కనసేయ సాక్ష్యం.

శ్రీ వేముగంటి వారు ఈ గేయ శతకమును 1967లోనే రచించారు. ఇది శ్రీ వేంకటేశ్వర స్తుత్యాత్మకము. శతకారంభానికి ముందు- "మనవి"లో శ్రీ వేంకటేశ్వరస్వామివై వారికిగల భక్తిని ప్రకటింపదలచి యీ చిన్ని గేయ కృతి ని పుష్పాంజలిగా సంతరించినట్లుగా శ్రీ మదాచార్యులవారు తెలిపినారు

"మంగళ శాసనము "లో కవిగారు కావ్య ముద్రణకు సహాయ మొనర్చిన సరనులును నద్దుణ దూషణములను స్థానిక న్యాయవాదులసైన శ్రీ ఎ రాదురావుగారికి ఆయురారోగ్య భాగ్యశేయములు కృప చేసి ప్రోవుమని శ్రీ వేంకటేశ్వరుని వేడుకొన్నారు

శతకప్రారంభమున శ్రీకారము నియత మగుటచే శ్రీ వేముగంటి వారు గేయ శతకమును

శ్రీనివాస! ముకుంద కేశవ;
దీనబాంధవ! భానుదేవా!
భానునిభ తేజోనిధానా!
మౌని నన్నుత వేంకటేశ్వర!

అని మంగళ ప్రదమైన శ్రీకారమతోనే అరంభించినారు మకుటంలో "వేంకటేశ్వర" అని యన్నను ఈ శతక గేయములలో- శ్రీనివాస, ముకుంద కేశవ, భాను దేవ, నీరజోదర, జలధిశయన, జలదమూర్తి సామగాన విలోల, విశ్వమూర్తి, పరమ పురుష, సచ్చిదానంద స్వరూప, త్రిజగదీశ్వర, మాధవ - అని యనును

ముజ్జగాలను మొజ్జలో పదిలపరచుకొన్న బ్రహ్మాండ భాండమునిండి వెలుగునకంత తేజోరూపునిగను-

భువన పావనమైన గంగకు పుట్టినిల్లై వెలయు
పాదయుగముగల భానిగను
ఈరేడు లోకములేలువాడుగను
ఆ వేంకటేశ్వరుని విరాట్ స్వరూపుడైన శ్రీ మన్నారాయణునిగా పేర్కొన్నారు.

ఈ శతకంలో కవిగారు శ్రీ వేంకటేశ్వరుని రూప, గుణ, వైభవ భాన విశేషాలను ఆ ప్రభువు యొక్క దీనజన బంధుత్వమును సుతింపి - నతులు సల్పుతూ!

రకరకాలైన రమణీయాలైన రసవంతాలైన రీతులలో వర్ణిస్తారు.

-మదనకోటి సమాన సుందర!
విదిత మహామోక్షాన బంధుర!
సదయ హృదయా! మధురనామా!
సజ్జనావన వేంకటేశ్వర-!
-అంటారు వేముగంటి వారు అంత్య ప్రాసల అందాలు ఒలుకబోస్తూ.

"శేష భూధన శిఖరవాసి! వి
శేష సురుచిర మందహాసి! అ
శేష జన వర్ణిత విలాసి! వి
భూషణోజ్జ్వల వేంకటేశ్వర!
-అని గేయంలో తీయందనాలు దవి చూపినారు.

శతకంలో అక్కడక్కడ వీతన్న గారి శబ్దశోభ కన్నులకు గట్టినట్లుకన్పిస్తుంది.

—మచ్చుకు-

అరణములు, సంసార సాగర తరణములు, నిజభక్తి వర్గోద్ధరణములు నీచరణములు మత్శరణములు శ్రీ వేంకటేశ్వర! నిన్ను గొలిచిన వాడు ధన్యులు నిన్ను దలచిన వాడు మాన్యులు నిన్ను వలచిన వారు పుణ్యులు కన్న తండ్రీ వేంకటేశ్వర-
శ్రీ వేముగంటి వారు దాద సౌందర్యా

(మిగతా 5వ పేజీలో)

మావాడూ-ఆడపిల్లలు!

ఆ అమ్మాయి బుగ్గ దాకా పోనిచ్చాడు- రాప్. ఆమె కళ్ళలో ఆక్షణం ఎన్నో భయాలు!-పక్కన తప్పుకుంది. అతడు చేసింది పొరపాటు తప్పు వనని వాడు తెలుసు అందులో రోగస్టు మీద నా ప్రక్కన నడుస్తూ ఎదురుగా వస్తున్న అమ్మాయినలా చేయడం నచ్చలేదు వాకు. ఏదో చెబుదామనుకున్నాను. కాని మా వెంట నడుస్తున్న రాప్ మీద్స్-లో "వహావా"- అన్నాడు కొందరు.

"అదీ చెయ్యాల్సింది"- అన్నారు మరి కొందరు

"దేవో మిస్టర్ రావో" అన్నారు ఇంకొందరు

నేనేం మాటాడలేదు నే చెప్పదల్చుకున్న అభిప్రాయాలు "ఆకాశమ"యితే వాళ్ళు చెబుతున్నవి "భూమి" కాబట్టి రాప్ కూడా వినివించుదునే స్థితిలోలేదు పక్కవాళ్ళు ప్రశంసల గాలికి కాలర్ లేచి నిలబడింది. కాలేజి కాంపౌండులో కొచ్చేసరికి బెల్ వినబడింది అందరూ గబ గబా క్లాస్ రూం వైపు పరుగెతుతున్నారు వాళ్ళలో చెప్పన్న రాపును వెనక్కి లాగి ఒక మాట చెప్పాను.-

"నువ్వు నాతో స్నేహంగా వుండాలనుకుంటే, ఇలాంటి పనులు దయచేసి చెయ్యకు నాకసహ్యం ఇటువంటివి" -అదొలా చూశాడు నన్ను రాప్. అంతకు ముందెప్పుడూ అలా చూళ్లేదు. వినిపించుకోనట్టే నటించి క్లాసులోకెళ్ళాడు. నేను అనుసరించాను

క్లాసులో కూచున్నాక నేను అప్పుడప్పుడు గమనిసునే వున్నాను రాప్ మేడమ్ ఇచ్చే లెక్చర్ వినడం లేదు. ఏదో పాట లో లోనే గమనుస్తూ-మేడమ్ బొమ్మ గీస్తున్నారు.

"ఎవల్యూషన్ ఆఫ్ ది హార్ట్స్"- టైటు తూంది మేడమ్ గుండెలోని వివిధ భాగాలపూ బర్డ్స్, రెప్‌టైల్స్, మామిల్స్ లలోవున్న వేదాలు, హార్టివికిషన్స్ వివరిస్తుంది. కాని కొందరి హృదయాలెందుకు ఉన్నతంగా, విశాలంగా వుంటాయి-మరి కొందరి చెందుకు కుత్సితంగా, కుంచించుకుని వుంటాయి - అనుమానం వచ్చింది కాని లేచి లెక్చరర్‌ను అడగలేదు. ఎందుకంటే నారు తెలుసు ఇవాటు అమె దగ్గర లేదని.-

కాస్ అయిపోగానే రావును తీసుకెళ్ళి కాలేజి ప్రక్కనేవున్న సెంటర్ కెళ్లి అర్థగంట బోలెండాను

"ఆడ పిల్లల్ని ఏడిపించడం హీరోయిజం అనుకుంటున్నావేమోగాని, అనలు కాదు. నువ్వు నన్నుహితుడవు కాబట్టి ఈ మాతం చెబుతున్నాను. మరొక రైతే ఈ పాటికి మెహంకూడా చూడక పోదునేమో .....మన ఇండ్లలోని ఆడ పిల్లల భద్రంగా స్కూళ్ళకు, కాలేజీలకు, ఆఫీసులకువెళ్ళి రావాలి అని మన మనుకున్నకి అందరూ అలాగే అనుకుంటారని ఎందుకనుకోగూడదూ - అంటే - రామకృష్ణ పరమహంసలా పరస్త్రీని బిడ్డగా భావించలేను అని చెప్పడం కాదు గాని ఒక విధమైన పవిత్రభావం వుండాలి. ఆడకు-మగకు మధ్య ఆకర్షణ అనేది సహజం. కాని అది నీచ కోణాలోంచి పుండకూడదు"...గోలగా వున్న లేప్‌లో నేను చెప్పిన సరిగా వినివించాలన్న ఉత్కంఠతో గట్టిగా చెబుతున్నప్పుడు ఆపి, "ఏదో అయింది. అయిపోయింది, పోనియ్ బోయ్...బోయ్ టూ-టి!"— అని తన వంపుకుని తలవట్టుకున్నాడు రెండు చేతులతో

"అయిపోయిందాన్ని గూర్చి కాదు. ఇక ముందు నువ్వలా చేయగూడదు అని! ఆ.....కావాలంటే ఆధునిక నాగరికతంటూ సిగ్గువిడిచి పోజులు గొట్టే వాళ్ళ ముందు చూపు నీ పోజులు. వాళ్లను బనాయించు! సిగ్గు చెప్పుకుని బాగుపడేట్టు చెయ్యి, నా అభినందనల తల్పతాసు కాని సిన్సియర్‌గా, చూడగానే భారతీయత మళ్ళింగా తెలుగు తనం పుట్టిపడే అడపిల్లల్ని, వాళ్ళు నిన్నేమీ అనందే నువ్వు వాళ్ళని గేలిచేస్తే బావుండదు."— అంటూ చెప్పాను. ఆ సమయంలో నా ముఖంలోని రంగుల్ని చూసుకో లేక పొయ్యాను గాని, సాధ్యమయినంత సీరియస్‌గా చెప్పాను. అప్పటికే తెచ్చిన టి ముగించాడు నాది చలార పోతుందే గబ గబా త్రాగేశాను. రాప్ కళ్లు మూసుకున్నాడు. నేను చెప్పిన మాటలు గురించి ఆలోచిస్తున్నాడనుకొన్నాను. ఆ మూలనున్న రికార్డ్ ప్లేయర్‌నుండి "కోయి ఆట్ తుజూరా హృదయ్ తోడ్‌దే" ముఖేష్‌పాట వస్తున్నది. చలగాలి వీచినట్టు అలుపోగానే తేరుకుని "పాటెంత బావుంది"— అన్నాడు. అంత సేపూ నేను చెప్పిన విషయం అలావుంచి పట్టింపు లేనట్టే పాట గురించి కామెంట్ చేసినందుకు బాధగానే అనిపించింది. అయినా నా కనిపించిందే మంటే-రావుకు పాట పాడిన తీరు నచ్చిందేమోగాని, ఆ పాటలోని అర్థ వంటబట్టలేదు, అని! పక్కన అదే విషయం గూర్చి చెప్పడం మొదలట్టాను ఎలాగైనా అతని ఉద్దేశ్యం మార్చాలని! "బాబు బోరేస్తుంది వెళదాం పద" అని విసుగా లేవాడు

హోటలిముందునుంచి ఓ అరడజను మంది ఆరవిలలు సుల్తాన్‌బజార్ వైపు వెళుతున్నారు. అటు చూశాడు మా వాడైన రాప్. "కాసెలాగూలేదు గదా. వసావా అంటాడా?- అడిగాడు

నే చెప్పిన విషయం పట్టించుకోనందుకు కసిగావుంటి అంటుకో "పోసారి!" విసుగంతా మూడుకిలోలుగా నుంచి అన్నాను.

"నీకేం తెలుసు ఇండులో [illegible] అన్నట్టుచూసి వెళాడు [illegible] లైబ్రరీలోని కెళ్ళాను.

ఇంతవరకు చదివినాక, మీరు మా వాడు మిస్టర్ రాప్, ఉడి ఆకతాయిను కోపగం తప్పదు! ఎందుకంటే, రాప్ ఓ చెమికుడని.బాపుకుడని తెలియదుకాబట్టి

ఓ అరు నెలల క్రితం ఓ నాడు నేను రూంలో ఏదో పెయింట్ చేస్తున్నాను—

(మిగతా 8వ పేజీలో)

కథానిక

దేవరాజు మహారాజు

"బరకగా ఉండే పాత కాలపు పళ్ల పొడులు మీ చిగుళ్లకు పళ్లకు చెరుపు చేస్తాయి..."

కోల్గేట్ టూత్ పౌడరుతో మీ చిగుళ్లను, పళ్లను కాపాడుకోండి. చెడు శ్వాసను అరికట్టండి!

...పొడుపైన అధునాతన దంత సంరక్షణ ఉండగా, పాత కాలపు పళ్ల పొడి వాడటం దేనికి!

మీ కుటుంబం కోసం, సైన్సుమీ సైజు కోల్గేట్ టూత్ పౌడరు కొనండి ఈనాడే! నేలల తరబడి వస్తుందీ దాక దళ్ళా!

COLGATE TOOTH POWDER

చిన్న పరిశ్రమల యజమానులారా!

కొత్తవి ప్రారంభించండి, పున్నవాటిని విస్తృతపరచండి, లేదా మీ పరిశ్రమను అధునాతనం చేసుకోండి

యూకోబ్యాంక్ ఆర్థిక సహాయ కార్యక్రమంద్వారా

సొంతంగా ఒక చిన్న పరిశ్రమను ప్రారంభించుకోదానికి మీకు మంచి ప్లాను వుండివుండవచ్చు లేదా మీకు ప్రస్తుతం వున్న చిన్న పరిశ్రమను విస్తృతపరచుకోదానికి మీరు ఆలోచిస్తూ వుండి వుండవచ్చు లేదా ఆధునాతన యంత్రపరికరాలను నెలకొల్పుకోదానికి మీరు ఆలోచిస్తూ వుండివుండవచ్చు. ఇందుకు పెట్టుబడికి ఒక పెద్ద సమస్య కావలసిన పనిలేదు. మా దగ్గరికి రండి.

మీ సొంత పరిశ్రమను నెలకొల్పుకోదానికిగాని లేదా వున్నదానిని విస్తృతపరచుకోదానికిగాని లేదా ఆధునాతన యంత్రపరికరాలను సమకూర్చుకోదానికిగాని తగినంత ఆర్థిక సహాయం సమకూర్చడానికి మేము ప్రయత్నించగలము.

హెడ్ ఆఫీసు: కలకత్తా

యూకో బ్యాంక్ సంఘ శ్రేయస్సుకు మార్గదర్శి

UCO-BANK

పుస్తకం సంకెళ్ళు

(శివ పేజీ తరువాయి)

క్రమంగా నాగరికత బోటు చేసుకొంది ఇప్పుడాయే నాగరికురాలు.

"శ్యామలా ఆరోజు నేను ఏటి ఒడ్డున తీసిన చిత్రానికి బహుమతి వచ్చింది" ఆనందంగా అన్నాడతను.

"ఏది ఆ చిత్రమా?"

"అవును శ్యామలా అదే తొలిసారి నిన్ను చూసిన ఆదృశ్యమే నన్ను నీ జీవన సహచరిని కావడానికి ప్రోత్సహించింది. ఆ చిత్రమే నాకు అంతర్జాతీయ ఖ్యాతి నందించింది" అన్నాడు ఆనందంగా.

"మీరంత గొప్ప చిత్రకారులు అందుకే ఖ్యాతి వచ్చింది" అంది శ్యామల.

"లేదు శ్యామలా ఆనాటి నిహోజులో అందం, ఆకర్షణ లేకపోతే ఎందుకు వచ్చేది ఇదివరకోన్నో చిత్రాలువేసాను వాటికి రానికీరి దీనికెందుకు వచ్చింది" అనడిగాడు

శ్యామల మాట్లాడలేదు ఇద్దరూ అలాగే కూర్చున్నారు మౌనంగా పేపర్‌బాయ్ పేపర్ తెచ్చిచ్చాడు. అది తిరిగేసూ.

"శ్యామలా మీరిశల్స్ వచ్చాయి" అన్నాడు ఆనందంగా.

"నిజమా? నంబర్ చూసారా?"

"చూస్తున్నాను"

శ్యామల మదిలో ఆత్రం గంతులేసింది

"కంగ్రాచ్యులేషన్స్ శ్యామలా ఫానయావు"

"నిజంగానా?"

"అవును సెకండ్‌క్లాస్‌లో"

"నాదేమిటి చెప్పింది మీరు. మీరు చెప్పింది రాసాను ఆ ప్రతిభ అంతా మీదే" అంది.

"అవునవును పేలయినా ఆగొప్పదనం నాకి అంటగట్టే దానివిగా"

నవ్వుతూ అన్నాడు.

నవ్వేసింది శ్యామల.

"శ్యామలా నీకు ప్రజంటేషన్ ఏమిటో తెలుసా?"

"ఏమిటో చెప్పండి"

"వెయ్యి రూపాయల తెలుగు సాహిత్య పుస్తకాలు."

"నాకు పుస్తకాలంటే యిష్టం అని మీకెలా తెలుసు?" ఆమె కళ్ళలో మెరుపు.

"ఆమాత్రం గ్రహించలేనా? నువ్వు అని ఊరికే చదవటంకాదు.

"మరి"

"వ్రాయటం ప్రారంభించాలి"

"ఏమిటి వ్రాయటమా? ఎలా వ్రాయాలి?

వ్రాస్తుంటే అదే వస్తుందిలే"

"ఏమోబాబూ నాచేతగాదు"

"పోనీ చదివిన పుస్తకాలమీద ఏమన్నా వ్రాయాలి?"

పరుష్నిస్తాను" అందామె.

"సరే ఈ కథలన్నీ అమ్మతో చెప్పు" అన్నాడు లేచి నిల్చొంటూ.

మోహన్‌కి పేకాట అంటే బాలాయిష్టం. వరదాగా ఆడటం తప్ప డబ్బుపెట్టి ఆడే అలవాటులేదు. పక్కింటి ఆమ్మాయి జానంతి, పక్కింటి అమ్మాయిగా పరిచయమైందాకటుంటానికి. జానంతి మోహన్‌కి దొరువవటానికి కారణం ఆమెకూ పేకాట వచ్చి ఉండటమే. కాలేజి నుంచిరాగానే వస్తుంది. ఏరు ఎనిమిదైతేగాని వెళ్ళదు. ఆ ఆట అలాంటిది.

"పదినా పదినా" అని పిలవగానే జానంతిని చూస్తే ముచ్చటేసింది శ్యామలకు. కానీ ఆమె శ్రీ ఆమెలోనూ ఈర్ష్యానూయలు తల లెత్తాయి. పేకాట ఫలితంగా మోహన్ శ్యామలకు ఇదివరకులా మాట్లాడేందుకు సమయం చిక్కడ్లేదు. ఆరోజు కూడా అలాగే వచ్చి ఇల్లుపీకి పందిలేసినంతపని చేసి పేకాటలో ఓడిపోయి.

"పదినా నేవెళ్తున్నా" అని చెప్పి వెళ్ళిపోయిందాపిల్ల.

వాలుకుర్చీలో వెనక్కువాలి పడుకొన్నాడు మోహన్ చల్లగాలికినిద్రపట్టింది

"అన్నం వడ్డించానండి" నాయర్ లేపితే నిద్రనుండి లేచాడు.

ప్రతిరోజు ఆపని శ్యామల చేసేది కాని ఈ రోజు.

"చిన్నమ్మ ఏంచేస్తోంది?"అనడిగాడు.

"అన్నం ముందు కూర్చున్నారండి" నాయిర్ చెప్పింది విని డైనింగ్ హాలోకి నడిచాడు.

తను వచ్చిందైనా గుర్తించకుండా తల వంచుకు తింటున్న శ్యామలను చూసి. ఆమెకు తనపై కోపంవచ్చిందని గ్రహించాడు. ఏదో కొద్దిగా తిని వెళ్ళిపోయాడు.

భోజనాలయార గదిలోకివెళ్ళి మంచం మీద పక్కవేస్తోంది శ్యామల. కిటికీగుండా వెన్నెల తెలుగుచూసి మురిసిపోతున్న మోహన్ గాజుల ధ్వనికి తలతిప్పాడు.

"శ్యామలా" లాలనగా పిలిచాడు.

"ఏమిటి?" తలతిప్పకుండానే అడిగింది

"ఈ రోజు ఏమిటలావున్నావు?"

"ఎలా వున్నాను? మామూలుగా నే ఉన్నాను"

"సాయంత్రం నుండి కనబడలేదేం?"

"నేను కనబడితే ఎంత? మానితే ఎంత ఏదో పల్లెటూరి దాన్ని మీకు నాగరికులు కాదాలి జానంతితో పేకాటలో మీకు నేను గర్తున్నానా? అసలు నేను చదువుకున్న దాన్ని కాదుగా కాలేజీపానికిపోదోయిని"

"అమాట లెవరన్నారని శ్యామలా? అలాంటి భావనలుంటే పెళ్ళి చేసుకొనే వాడినా? చక్కగా చదివిన పట్నం అమ్మాయినే పెళ్ళాడేవాడిని? మరి నిన్నెందుకు పెళ్ళాడానంటావ్"

"నన్ను.. నన్ను కేవలం ఆచిత్రం కోసం చేసుకొన్నారంటే" అది అబద్ధమని శ్యామలకీ తెలుసు. కాని సాధ్యమైనంతగా అతన్ని మాటలతో బాధించాలి.

"శ్యామలా ఇలారా" మెత్తగా కటువుగా పిలిచాడు.

నెమ్మదిగా కదిలి వచ్చింది

"శ్యామలా ఆమాట నాకళ్ళలోకిచూసి చెప్పు నిన్నందుకే వెళ్ళాడానని..."? అన్నాడు.

తలత్తింది శ్యామల. ఆ కళ్ళలో ప్రపంచంలో మరెక్కడా చూడని ఆప్యాయత.

కన్నవాళ్ళకు కుంపటలా తయారైనా వాళ్ళన్న మాటలు పడటం తప్ప ప్రేమ ఆప్యాయత అనేవి ఎరగని తనకు. అస్థితి నుండి తప్పించే, ప్రేమను పరిచయంచేసిన కళ్ళవి. ఆ కళ్ళలోని ఆప్యాయత కరిగితే తన కంఠంలో జీవముండదు.

"క్షమించండి" గొణిగింది

"శ్యామలా నువ్వుపార్థం చేసుకొంటున్నావు పోనీ నానరదా తీర్చేందుకు నాతో పేకాడ గలవా?" ఆమె చేతిని తన చేతిలోకి తీసుకొంటూ అడిగాడు

"నాకు ఆడటం రాకపోవచ్చు, కానీ పట్టుపట్ట పరీక్షరాయించిన మీరు ఈ చిన్న ఆట నేర్పలేరా?" అనడిగింది

మోహన్‌కి తన పొరబాటు అర్థమైంది

"రేపటి నుండి నేర్పుతాలే" అన్నాడామెనుదజేర్చుకొంటూ

మర్నాటి నుండి జానంతి వచ్చినా.

"సారీ జానంతి తలనొప్పిగా వుంది" అనో.

"సారీ మేం షికారు కెళుతున్నాం" అనో చెప్పేవాడు

ఆ తరువాత రావడం మానేసింది జానంతి.

అరుగు కదపలేక కదుపుతూ, నిండు నదిలా కదులుతున్న శ్యామలను చూసే, ఏదా ఆనందం, బాధకలిగే వతనికి ఆమె కెక్కువ శ్రమ కలిగించకుండా పుండేందుకు ప్రయత్నించేవాడు.

ఆరోజు అద్దంలో చూసి తలదువ్వుకొంటున్నప్పుడు అద్దంలో శ్యామల ప్రతిబింబం చూసి చప్పున వెనక్కు తిరిగాడు. అతి బరువుగా అడుగులు వేస్తోందామె.

"అరి శ్యామలా నువ్వా? నీకెందుకు శ్రమ ఓటోట కూర్చోకి ఎవరతోనన్నా చెపితే ఏదైనా పనుంటే నేనే వచ్చేవాణ్ణిగా కాకూర్చో" చెయ్యిపట్టుకొని నడిపించి మంచం మీద కూర్చోబెట్టాడతను

"అమ్మ వచ్చింది" అంది శ్యామల.

"ఎందుకు?"

"తీనుకు వెళ్ళడానికి"

ఆ పల్లెటూరికెళ్ళి బేసేదేముందేమిటి? ఇక్కడ నేను లేనా? వెళ్ళకు. రానని చెప్పెయ్యి" అన్నాడు.

శ్యామల మాట్లాడలేదు.

"నాకు దైమయింది వస్తా శ్యామలా" ఆమె చెయ్యి మృదువుగా నొక్కి వెళ్ళిపోయాడు.

శ్యామల కూడా వెళ్ళాలనుకోలేదు తల్లివచ్చి అడిగినా కాని వూరికే అడిగితే అంతన్ని.

"నీయిష్టం" అంటాడనీ వెళ్ళకుండా వుండొచ్చనీ అనుకొంది

కాని మోహన్.

"వెళ్ళకు, రానని చెప్పెయ్యి" అనే నరికి ఆమెలో అహం ఎదురుతిరిగింది.

"నేను మనిషినేననీ, నాకూ ఆలోచించుకొనే మనసుందనీ ఎందుకనుకోరు. ఈ మగవాళ్ళంతా అంతే. ఆడవాళ్ళను అణచివుంచాలనిచూస్తారు. ఐనా నేనెందుకు అతని మాట వినాలి. వెళ్ళి తీరతాను"

అనుకొంది శ్యామల.

"నేను వెళ్తున్నా నత్తయ్యా" అని చెప్పింది రుక్మిణమ్మతో.

"వాడితో చెప్పాలా?" అడిగిందామె

ఆ ఉదయమే చెప్పాను" అంది.

ఆ మధ్యాహ్నమే తల్లితో తన గ్రామానికి వెళ్ళిపోయింది.

సాయంకాలం ఆఫీస్ నుండి వచ్చిన మోహన్‌కి యిల్లంతా నిద్రపోతున్నట్టనిపించింది.

"శ్యామల ఏదమ్మా?" అమమానంగా అడిగాడు.

"నీతో చెప్పందటగా బాళ్ళమ్మతో వెళ్ళింది" అందావిడ

మోహన్‌కి కోపంవచ్చింది.

"తను వెళ్ళదని చెప్పినా వినకుండా వెళ్ళింది. తనంతట తానువచ్చి బ్రతిమాలే వరకూ మాటాడకూడదు" అనుకొన్నాడు

వెళ్ళాక శ్యామల నాలుగు ఉత్తరాలు వ్రాసింది. కానీ ఒక్కదానికీ జవాబివ్వలేదు మోహన్. శ్యామలకు కొడుకు పుట్టాడు. కానీ మోహన్ వెళ్ళలేదు.

"మీఅబ్బాయిని చూడటానికి రారేం? అని వ్రాసింది.

దానికీ జవాబివ్వలేదు.

వారసాలకు తలిని మాత్రం పంపాడు. శ్యామలను, పిల్లవాణ్ణి చూడాలని ఉన్నా, తనమాట కాదందన్న కోపం కొద్దీ వెళ్ళలేదు.

మూడు నెలలు గడిచాయి. ఆ రోజు అతనింటికి వచ్చేసరికి చంటి పిల్లాడి ఏడుపు వినవచ్చింది

"శ్యామల వచ్చిందా?" అనుకొన్నాడు

"శ్యామల వచ్చింది మోహన్" కొద్దుగా, అందంగావున్న మూణ్ణెల పిల్లవాడిని తెచ్చి అందించింది రుక్మిణమ్మ ఒకసారి ఎత్తుకొని తిరిగి యిచ్చేశాడు

రాత్రి భోంచేసాక గదిలోకి నడిచాడు, ఉయ్యాలలో అమాయకంగా నిద్రపోతున్నారు బాబు

"వాడు తన రకం వంచుకు పుట్టిన వాడు. తనబిడ్డ" అతనిలో ఆనందం ఉరకలేసి బాబును ముద్దుపెట్టుకొనేలా చేసింది బాలా నేవు అక్కడే నించొని చూసాడు

శ్యామల కాళ్ళచప్పుడు విని మంచం మీద పడుకొని కళ్ళుమూసుకొన్నాడు గదిలోకి వచ్చి, బాబుని మోహన్‌నీ మార్చి మార్చి చూసిందామె.

"శ్యామలా" ఆనునయంగా పిలిచాడు మోహన్

తల తిప్పి చూసింది శ్యామల

"బాబు అచ్చం నీపోలికే శ్యామలా

"నా అదృష్టం యిలా ఉంది. ఇకవాడి అదృష్టం వెలుగుతుంది" ఉత్రోషంగా అంది శ్యామల.

"ఎందుకు శ్యామలా అంతకోపం ఏం జరిగిందని?"

"ఏం జరగాలి? చేసిన అవమానం చాలదా? వారసాలరోజు వచ్చారా? అన్ని ఉత్తరాలు వ్రాసినా జవాబిచ్చారా? నలుగురూ నీమనుకొంటారు? మాట్లాడ లేదతనాను.

"అయినా స్వార్థం చెప్పిన మాటవిని తీరాలి వినకపోతే కోపాలూ, తాపాలూ, నిశ్శబ్దమే జవాబు.

"అసలు మీరు ఎందుకు రాలేదో నాకు తెలుసు. ఈ పల్లెటూరిమ్మాయిని చూసి అందరూ నవ్వుతారని మీరు నన్నసలు పెళ్ళిచేసుకొనటం అచిత్రం కోసం అంతే మీరు చిత్రకారులగదా ఒక్కసారి వచ్చివుంటే అప్పుడు భార్యకళ్ళలోని వెలుగుకంటె దపంపంలోమీకేదీఅందంగా కనిపించేది. అవునెండి అదంతా నాత్రమ గాని...

"శ్యామలా"

అగిందామె

"అమాటలన్నీ నాకళ్ళలో కళ్ళుంచి అను"

తలెత్తి చూసింది శ్యామల.

ఆకళ్ళలో నాటికి నేటికితరగని ఆప్యాయత, ఆకళ్ళు ప్రేమచిందిస్తూ నీ మీద కోపం లేదంటున్నాయి శ్యామలకువిభావూర్వంతన స్థితిగుర్తుకువచ్చింది.

"భగవాన్! ఆకళ్ళలో నాకోసం వెలిగే ప్రేమజ్యోతిని ఏనాడూ ఆరిపెయ్యకు అది తప్ప నాకింకేంవద్దు" అనుకున్నది స్వాగతంగా

ఆమెను చూస్తూ మృదువుగా నవ్వాడు మోహన్.

తల్లిని పోలిన తనయుడు అదృష్టవంతుడౌతాడంటారు"

వేంకటేశ్వర గేయశతకము

(శివ పేజీ తరువాయి)

నాధకులు - వేంకటేశ్వరునిరూపవాన్ని వర్ణిస్తూ

జాలువా బంగారు మేలిమి
జాలువా చెలువారగా
నంజు వసిమి మెడుంగులొలికెడు
జలదమూర్తివి వేంకటేశ్వర!

—అన్న గేయపుటెడదలోనిది ప్రత్యక్షమవుతుంది.

ఈ కవిగారు ప్రయోగించిన అలతి పదాలు లలిత భావాలదు ఆస్పదాలు.

"నిన్ను పొటగ నాలపింతును
నిన్ను మాటగ నాలకింతును
నిన్ను మూటగ దాచుకొందును
నీర జోదర"- అంటారు.

ఈశతకములో అంగాంగ సౌందర్యమే కాకుండ-అంతరంగపు వింతలు మనకు పులకింతలు కలిగిస్తాయి నాలుగు పాదములో నరిగా భావము నిండు నటుల వ్రాయుటలో నేర్పు తీర్పు కనిపిస్తుంది-

"నిండు పున్నమి వండు వెన్నెల
వెంది పూతలు మలచుకొను నీకొండ
జాలును జూడ కన్నుల పండువగు
శ్రీ వేంకటేశ్వర."

మరొకచోట—

కొనరి నంధ్యాదేవి నీదగు
గోపురాగ్రమునందు కుంకుమ
చిలుకరించుచు జూడ నిలువున
పులకరింతును- వేంకటేశ్వర!

స్వభావోక్తిగా-స్వయంగా చూచిన దృశ్యాన్ని చూచినిలా అంటారు.

కానుకల గొని భక్తిపూరిత
మానసముతో ప్రతిదినమ్మును
వేలు లక్షలజనులు నిను సే
వింపవస్తురు వేంకటేశ్వర.

కొండల్‌నంటి కవీశ్వరుల్ శతకముల్ గూర్చింగ కోటానుకోట్లున్నను-

"వండేనేర్పులఁదెక్కుటీతులు రుచుల్వ
ర్ణింపవే శాకముల్"

—అని దేవకీనందనశతకారుడన్నట్లు భావాన్నివట్టిచ్చేపద ప్రయోగవిన్యాసంలో కవి ప్రతిభావిలాసం మనోగోచరమౌతుంది -ఇందులో పూర్వకవి గ్రంథ భావదాలు ప్రతిధ్వనిస్తాయి

ఐమ్ముగా నీచేతిలో కి
ల్మొమ్మనైనీవెట్లు త్రిప్పిన,
నట్లుతిరిగెదనాకు వేరే
యాటలెందుకు వేంకటేశ్వర-

అని కవి అన్నప్పుడు భగవద్గీతలో మోక్ష సన్యాసయోగంలోని

ఈశ్వర స్సర్వభూతానాం
హృద్దేశే ర్జున తిష్ఠతి
భ్రామయన్ సర్వభూతాని
యంత్రా రూఢానిమాయయా

అను శ్లోకం మెఱుపులా స్ఫురిస్తుంది-

మరొకచోట—

నెల, గాలి వెయన్ను తేజము
నింగి గూడిన ప్రకృతి నీవే
ప్రకృతిలో భానిల్లు చైత
న్యకళ నీవే వేంకటేశ్వర.

అను గేయం విన్నప్పుడు భగవద్గీతలో అర్జునుడు వలికిన

ద్యావా పృథివ్యోరి దమన్తరం హి
వ్యాప్తం త్వయైకేన దిశశ్చ సర్వాః.

అను శ్లోకం ఎదలోకదలుతుంది.

శ్రీ కులశేఖర భూపాలకృత ముకుంద మాలలో నున్న

ఏతత్ ప్రార్థ్యం మమబహుమతం జన్మ
జన్మాంత రేపి
త్వత్పాదాం భోరుహ యుగగతా
నిశ్చలా భక్తి రస్తు

అను శ్లోకధ్యాయ కవిగారి—"స్వామి నీ పాదాబ్జయుగళ స్మరణయుండిన చాలు నిక నే—నెన్నిజన్మము లెత్తినను నాకేమి లక్ష్యము? వేంకటేశ్వర! అను వంక్తులలో గోచరిస్తున్నది.

అన్యథా శరణం నాస్తి- అని వేంకటేశ్వరుని స్తుతిస్తూ

నీవె తల్లివి నీవె తండ్రివి
నీవె దాతవు-నీవె త్రాతవు-అంటారు

మరొకచోట- నీటముంచిన పాలముంచిన నీదే భారమని తలచి

నీవె ధ్యానము నీవె జ్ఞానము
నీవె జపమును నీవె తపమును
నీవె ధర్మము— నీవె కర్మము
నీవె సర్వము— అంటూ
—త్వమేవ శరణం మమ
పరం జానామినత్వాం వినా
అను శ్లోకపాదాను స్మృతిని తెస్తారు-

శ్రీ శంకరాచార్య శివానందలహరిలోని "అతి మృదులోమమదర జా
వతికతినంతే మనో భవానీశ
ఇతి విచికిత్సాం సంత్యజశివ

కథ మాసీద్గిరౌతథాప్రవేశః-అను శ్లోక భావం శతకంలోని

"కప్పవడు నాయెడదడ మదతలు
విప్పి నీకై పరచితిని నీ
యడుగుజాడలు అచ్చపడగా

నడచిరమ్మో వేంకటేశ్వర—"అను దానిలో తొంగిచూస్తున్నది.

"యతోవాచో నివర్తంతే అప్రాప్య మనసా సహ" అను ఉపనిష ద్వాక్యసార మునిమఱియు కాళహస్తీశ్వరశతకకారుడు ధూర్జటి వలికిన—

"ఏలీల స్నుతియింపవచ్చు నుపమో త్ప్రేక్షా ధ్వని వ్యంగ్యశబ్దాలంకార విశేష భాషల కలభ్యంబైన నీ రూపమున్ అను భావం.

"—నిన్ను చేరగ లేనిమాటలు కొన్ని గూరిచి యేమిటేమిటో వినుతిసల్పగబూను చెంతయు వెట్టిగాదా" అను చిన్నిచిన్ని మాటలలో తెలియచేసి తమ వినయాన్ని ప్రదర్శించినారుకవిగారు—

నిను భజింపనిదాని జీవిత
మనయమైన అమాన చీకటి
నిను స్మరించెడుదాని బ్రతుకొక

నిండుపున్నమ—అని ఒకచో త్రాసిపోతనగారి

"వారిక్ర తి వర్తితులరి క్షవ్యర్థ సంసారముల్" అను పద్యచరణం మన మనో మందిరములో అడుగుమోపేటు చేస్తాయి.

వీరి శతకంలో దాగి ఉత్రేము- పెరటి కల్పము. కొంగుపసిడివంటి చక్కని జాతీయాలు-

మణిమయోజ్జ్వల కంఠ చక్రిన
మంచిత స్ఫుట పాణి వంకజ-
ప్రకటి వక్షస్సీమంగ సీమాం
చితలసత్ సిందూరరస రంజితములు.

"మౌర బహళ విశారమన నం
సార వంక శతకము"

వంటి దీర్ఘ సంస్కృత సమాసాలు అప్రయత్నంగా దొరలి కవికి గల భాషా శుద్ధిని ప్రకటిస్తున్నవి.

మోక్ష సాధన సామగ్ర్యాం భక్తి రేవ గరీయసీ-అనుభావం

ఎన్ని తపములు- నెన్ని జపములు
నెన్ని యోగములాచరించిన
భక్తి కన్నను లేదు వేరొక
ముక్తి మార్గము-

అను దానిలో గోచరిస్తున్నవి.

భగవంతునికి భక్తునికి యుగ యుగాలుగా అవియోగ బంధం అవినాభావ సంబంధం ఉంటుందని తెలిపే

"నీవు జాబిలి నేను వెన్నెల
నీవు పుష్పము నేను తావిని
నీవు దీపము నేను వెలుతురు
నీవు లేనిది నేను శూన్యము
నేను లేనిది నీవు పూజ్యము

మరియు

"శరధి నీవై తురగలించిన
తరగ నేనై తేలియాడెద
కదలి తరగ లొకవ్యథును
విడి వడగ జాలవు"

వంటి చక్కని గేయాలు ఇందులో కన్పించి మనసులో మలయ పవనాలు నింపుతాయి.

"నేను లేనిది నీవు పూజ్యము" అను చరణంలోని భక్తి బంధంలో కొంత శేష గంధం గూడ గుభాళిస్తున్నది

ఒక చోట శ్రీకృష్ణదేవరాయలు అన్న మాటార్థాలు ఈ ద ఆ వేంకటేశ్వరుని కన్నులారా దర్శించి మంజుల గానపటిత్వాన్ని నన్నుతించినారని చారిత్రక విషయాలు జ్ఞప్తికి తెస్తారు కవిగారు

"కలి యుగమ్మున మానవాళిని. కరు
ణతో కాపాడ శేష
మహీధరమున వసించి దానుల నేలు
చున్నా"డని

వేంకటేశ్వరుని అవతార కారణమును తెలియపరిచినారు- వీరికి భక్తి మెండు. ఇది ప్రతిగేయంలో నిండుగా కన్పిస్తుంది. వీరు ప్రతుకను పట్టిపొయినగిన్నెనువట్టి వేంకటేశ్వరుని అమృత విక్షకై యాచిస్తారు-

"నీకు నాకును నడుమ చిక్కని
నీలి తెర"- అంటే మాయగలదని-
ఆ నీలి తెర-క్రూర శత్రువులైన కామ క్రోధ లోభ మదాదుల రూపంలోనున్నదని.

దానిని తొలగించిన వేంకటేశ్వరుని చేరవచ్చునని దీవనగా మొఱ పెట్టుకుంటారు. కవిగారు- ఆ వేంకటేశ్వరునితో

ఆ వేంకటేశ్వరుడు నీరము తీసికొని అమృతాసారమున తేలిస్తాడుట - భక్తుడను

ఈ భక్త కవి ఆ వేంకటేశ్వరుని వసంతంలో-"కొదమ తుమ్మెదనీలిరెక్కల కొనలు మనలని మల్లె పూలతో- అర్చిస్తాడట- భగవంతుడే అన్నాడు."

ఋతూనాం కుసుమాకరః"—అని

గ్రీష్మంలో-అరుణ కిరణాగ్రాలుసోకని సరసపాటల కనుమాటతో

వర్షర్తువులో - తాడుకొని చిరుచినుకు
జల్లుల తడిసి
తడియని జాజి విరులసరులతో—
శారదవేళల - కమ్మకమ్మని తేనె
సొనలు గ్రందుకొను
కెందామరలతోను
హేమంతంలో—జిలుగు మంచుకణాలు
ముత్తెపు మొలకలై
పొలు పారగా వేమంతులతోను-
ఇక శిశిరంలో— లలిత లలిత మనో
జ్ఞతులసీ దళ గుచ్ఛములతోను

ఆరాధిస్తాడట వీరి భక్తి యటువంటిది.

ఆ కలియుగ నాయకుని—

"తెలుగువాడలు తెలుగు పేడలు
తెలుగు మనుగడ — తెలుగుపోకడ
నిక్కు బంగరు వంటగా పం
డించుకొను శ్రీ వేంకటేశ్వరా!

అని తెలుగుదేశానికి మొదట పరిమితం దేసినను మఱికొంత విశాలదృష్టితో తరువాత—

"సంతతమ్మా సేతు శీతా
చలము యావద్భారతావని
జనులు నిను కొలువంగ పత్తురు
సంతసముతో"— అంటారు

దాశరథీ శతకకారుడు — భక్తరామదాసు భక్త్యావేశంతో

...రామమూర్తికిన్ రెండవసాటి దైవ మిక
లేదనుచున్ గడగట్టి పిలిచి దాండడ
దాండ నివడంబుల జాండము నిండ
మత్తవే
దండము నెక్కి దాటితే
ఈ కవి మఱింత ఎత్తుగా ఎగిసి భక్తి పరవశుడై

"నిన్నుబోలిన గొప్పదైవము
నిక్కమి తరదులేదు లేదని
ఏడుకొండలనెక్కి కంకము
నెత్తి దాటెద వేంకటేశ్వర.

అంటారు— ఇద్దఱు వైష్ణవభక్తులే.

ఈ గేయంలో ఈ శతకం సమాప్తమవుతుంది. ఈ శతకంనమ గంగాచూచిన పిదప ఒక విశేషం తోస్తుంది.

వైష్ణవభక్తి ప్రతిపాదక శతకాలలో మొట్టమొదటిది వేంకటేశ్వరశతకం

ఇక ఈ గేయ శతకాలలోగూడ. వేంకటేశ్వరుని నంబోధించి తొలిగేయ శతకం ఇదియే కావడం ఒక విశేషం

ఈ విధంగా శ్రీ వేముగంటి నరసింహాచార్యులవారు వేంకటేశ్వర వినుతి యను పేర వేంకటేశ్వర గేయశతకంవ్రాసి ఆధునిక కాలంలో సాహిత్యంలో అంగులోను గేయ శతక వాఙ్మయంలో ఒక చక్కని కృషిదేసి నందుకు ఎంతైన అభినందనీయులు- ఈ మాతాత్పర్యదన్నులో నింకా శతకములు వెలసి సాహిత్యంనుసంపన్నం కావాలని కోరుకుంటూ విరమిస్తున్నాను

150 సంవత్సరాలు!

మీ దాంపత్య జీవితం ఆనందదాయకంగా వున్నదా, లేకపోతే చాలా అనుభవం గల డా॥ మలిక్ స్పెషలిస్టును సంప్రదించండి బలహీనతకు నరాల బలహీనతకు నిక్కచ్చియైన చికిత్స చేయబడును. 150 సంవత్సరాలనుంచి వైద్యమనేది వారి ఇంట వంశపారంపర్యముగా వచ్చుచున్నదని మరువకుడు అయనను మీరు సంప్రతించి కొత్త జీవితమును కొత్త శక్తిని బలాన్నిపొంది మీ దాంపత్య జీవితాన్ని ఎందుకు సుఖమయం చేసుకోకూడదు? చికిత్స గోప్యముగా ఉంచబడును మందులు యంత్రాలతో చికిత్స చేయబడును వెంటనే గుణమిచ్చును సంప్రతించు వేళలు ఉదయం 9-00 నుంచి 1-00 వరకు 5-00 నుంచి 8_00 వరకు ఫోన్ నంబర్ 35401

మోడరన్ డిస్పెన్సరీ
వెంకటేశ్వర టాకీస్‌వద్ద, వన్‌టౌన్
నారాయణగూడ బొరస్తా, హైదరాబాద్.

S.A.P.

కడుపు సర్దా లేదా?
వాయువు? కడుపులో అమ్లము?
గుండెల్లోమంట?
అజీర్ణము?

DIGESTIF RENNIE
DIGESTIF RENNIE

2 రెన్నీ నమలండి, సత్వరం కడుపులో హాయిగా వుంటుంది

RAM/RI/2 B

ఇంకో బిడ్డ కావాలనుకునే ముందు

ఆలోచించండి

ఇప్పుడున్న బిడ్డ
సంరక్షణ గురించి
శ్రద్ధ వహించరూ?



జీవనాధారమైన పాలు, దుస్తులు, ఆట వస్తువులు, పుస్తకాలు....మీరు ఇవన్నీ ఆమెకు కావాలనుకునేవి. అయితే ఇంకో బిడ్డ అప్పుడే పుట్టినమవుతే, ఇది సాధ్యపడక పోవచ్చు. అందుకని మరోబిడ్డ అంత త్వరితంగా అక్కరలేదని అనుకోరూ?

ప్రపంచమంతటా లక్షలాది దంపతులు కచ్చితంగా ఇదే అనుకుంటున్నారు. అన్ని విధాల సంసిద్ధంగా వుండేవరకూ, వారు ఇంకోబిడ్డ అగమనాన్ని వాయిదా వేసుకుంటున్నారు. మీరు కూడ నిరోధ్ సహాయంతో వారివలె చేసుకోవచ్చు. నిరోధ్‌ని వాడటం ఎంతో సులువు, సురక్షితమూ అవటంచేత, పురుషుల సంతాన నిరోధక రబ్బరు తొడుగుగా ప్రపంచమంతటా పేరు పొందింది. ఈ రోజే ఒక ప్యాకెట్టును ఎందుకు కొనకూడదు?

అన్ని చోట్ల 15 పైసల స్వల్పధరకే 3 తొడుగులు లభ్యమవుతున్నాయి. ఎందుకంటే దాని ధర ప్రభుత్వ సహాయం ద్వారా తక్కువగా వుంచబడింది.



ఇంకో బిడ్డ కావాలనుకునేవరకూ,

నిరోధ్ వాడండి.

లక్షలాది ప్రజలు కోరుతున్న సురక్షితమైన, సుఖమైన సంతాన నిరోధక

ఆశ్రయించి మర్చెండ్స్, మందుల షాపులు, కిరాణా దుకాణాలు, కిట్టీకొట్టు మొదలగు చోట్ల అమ్మబడుతుంది.

తయారైన 70/200